అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ద్వితీయ భాషా విభాగములు విద్యార్థినులతో నిర్వహించిన "ర్యాలీ"కి సంబంధించిన దృశ్యాలు






కళాశాల సమీపంలో ఉన్న సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించి మాతృభాషా పరిరక్షణ గురించిన నినాదాలు ఇస్తున్న దృశ్యాలు





# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభ – కార్యక్రమ నివేదిక

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | – మాతృభాషా దినోత్సవం |
| నిర్వహించిన సందర్భం | – అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా |
| నిర్వహించిన తేది | – 21-02-2018 |
| కార్యక్రమ నిర్వాహకులు | – ద్వితీయ భాషల విభాగములు |
| పాల్గొన్న వారు | – కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – కళాశాల ఉపాధ్యక్షులు డా॥ కె.వి. రమణ |
| ముఖ్య అతిథి | – మల్లెల నరసింహ మూర్తి |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – మాతృభాష ఔన్నత్యాన్ని, విశిష్టతను విద్యార్థినులకు తెలియ జేయడం. |

ఐక్యరాజ్య సమితి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ద్వితీయ భాషా విభాగముల ఆధ్వర్యంలో ర్యాలీని, ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినులు ద్వితీయ భాషా విభాగాధిపతులు, మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె.వి. రమణ గారి పర్యవేక్షణలో కళాశాల నుండి శారదా నగర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ మాతృభాషను స్మరించుకుంటూ నినాదాలనిచ్చారు. మానవ హారాన్ని నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె.వి. రమణ గారు అధ్యక్షత వహించారు. ప్రముఖ కవి శ్రీ మల్లెల నరసింహామూర్తిగారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రారంభంలో కళాశాల తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి బి. హేమమాలిని విద్యార్థినుల చేత మాతృభాషా పరిరక్షణా ప్రతిజ్ఞను చేయించారు. రమణగారు మాట్లాడుతూ మాతృభాషపై మమకారాన్ని పెంచుకోవాలని, అమ్మ భాషను బాగా నేర్చుకుంటే ఏ భాషలోనైనా నిష్ణాతులు కావచ్చని చెప్పారు. ముఖ్య అతిథి నరసింహామూర్తిగారు మాట్లాడుతూ, మనభాష ఎంతో గొప్పదని, సాహిత్యాన్ని అందరూ ఆదరించాలని చెప్పారు. అనంతరం తెలుగు సాహిత్య సంబంధమైన లఘుచిత్రాలను ప్రదర్శించారు. చివరకు జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ భాషా విభాగాధిపతులు శ్రీమతి. బి. హేమమాలిని, కుమారి. జె. కృష్ణవేణి, డా॥ కె. కాశీ విశ్వేశ్వర శర్మ, ఇంకా ఇతర విభాగముల ఉపన్యాసకులు పాల్గొన్నారు.

కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కళాశాలలో ద్వితీయ భాషా విభాగములు నిర్వహించిన సమావేశంలో మాతృభాషా పరిరక్షణా ప్రతిజ్ఞను విద్యార్థినుల చేత చేయిస్తున్న తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి బి. హేమమాలిని.





సమావేశ నిర్వహణోద్దేశ్యాన్ని వివరిస్తున్న తెలుగు అధ్యాపకురాలు

మాతృభాష విశిష్టతను విద్యార్థినులకు తెలియజేస్తున్న ముఖ్య అతిథి డా॥ మల్లెల నరసింహమూర్తి.





# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ – కార్యక్రమ నివేదిక

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | – "నారీలోకం" కార్యశాల |
| నిర్వహించిన సందర్భం | – అంతర్జాతీయ మహిళా దినోత్సవం |
| నిర్వహించిన తేది | – 8-03-2018 |
| కార్యక్రమ నిర్వాహకులు | – ద్వితీయ భాషల విభాగములు |
| పాల్గొన్న వారు | – కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – కళాశాల ప్రధానోపన్యాసకురాలు శ్రీమతి పి. కళ్యాణి |
| ముఖ్య అతిథులు | – డా॥ యం.కె. దేవకి, విశ్రాంత ఆచార్యులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం<br>శ్రీమతి. చిలుకూరి దీవెన, తెలుగు ఉపాధ్యాయురాలు<br>శ్రీమతి, ఆర్. శశికళ, జి. యమునారాణి, యం. ప్రగతి<br>జి. ఉమాదేవి, కె. కృష్ణవేణి, వి. సావిత్రి, |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – మహిళా సమస్యలను గురించి విద్యార్థినులకు తెలియ జేయడం. |

ప్రపంచవ్యాప్తంగా మార్చి 8వ తేదీన నిర్వహించుకునే మహిళా దినోత్సవం రోజు కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ద్వితీయ భాషా విభాగములు మరియు జెన్నెవైష్ణవి భాషా సాహిత్య వేదిక సంయుక్తంగా **"నారీలోకం"** అనే పేరుతో స్త్రీల సమస్యలు - పరిష్కార మార్గాలపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం నాలుగు సమావేశాలుగా విభజింపబడింది. ప్రారంభ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి. పి. కళ్యాణి అధ్యక్షత వహించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పదవీవిరమణ చేసిన ప్రాచార్య యం.కె.దేవకిగారు కీలకోపన్యాసం చేశారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ స్త్రీ తన శక్తిని గుర్తించాలని, తనకు జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా, నిర్భయంగా ఎదుర్కోవాలని అన్నారు. దేవకిగారు తనకీలకోపన్యాసంలో ప్రపంచవ్యాప్తంగా స్త్రీలు స్వేచ్ఛ, సమానత్వాల కోసం చేసిన, చేస్తున్న ఉద్యమాలను, పోరాటాలను గురించి ఎంతో చక్కగా విశ్లేషించారు.

మొదటి సమావేశంలో శ్రీమతి చిలుకూరి దీవెన, శ్రీమతి ఆర్. శశికళగార్లు ప్రసంగకర్తలుగా వ్యవహరించారు. దీవెన విద్యార్థి జీవితంలోని సమస్యలను, కార్పొరేట్ విద్యావిధానం ద్వారా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఒకచక్కటి కథను వినిపించారు. శశికళగారు రైతు ఆత్మహత్యలనుగ ఽరించి, రైతు ఆత్మహత్యద్వారా ఆ కుటుంబం ఎలా విచ్ఛిన్నమౌతుందో మాను స్వయంగా చూసిన అనుభవాలను పంచుకున్నారు.

రెండవ సమావేశంలో. జి. యమునారాణిగారు, డా॥ యం. ప్రగతిగారు ప్రసంగకర్తలుగా,

కుమారి. జె.కృష్ణవేణి సమన్వయకర్తగా వ్యవహరించారు. యమునారాణిగారు మాట్లాడుతూ స్త్రీలు ఇప్పటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నా చట్టసభలలో సరైన ప్రాతినిధ్యం దక్కడంలేదని, పురుషాధిక్య సమాజం స్త్రీలను అణచివేస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతిగారు స్త్రీలు తమ బంధాలనుండి బయటపడి ప్రపంచంలో తమకంటూ ఒకస్థానాన్ని సంపాదించుకోవాలని, గృహలక్ష్మిగానే కాకుండా బహుముఖీనమైన ప్రతిభకు పదును పెట్టుకోవాలని అన్నారు. ఈమె చదివిన 'సృజన' అనేకవిత అందరినీ అలరించింది.

మూడవ సమావేశంలో జి. ఉమాదేవిగారు, కటకంకృష్ణవేణిగారు ప్రసంగకర్తలుగా, కె.కాశీవిశ్వేశ్వర శర్మ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఉమాదేవి మాట్లాడుతూ స్త్రీలు పురుషులవల్లనే కాకుండా స్త్రీల వలన కూడా పీడనకు గురి అవుతున్నారని, అందరూ తమలో ఉన్న అసూయ, ద్వేషం మొ॥ దురాలోచనలను వదలిపెట్టి, సంఘటితశక్తిగా ఎదగాలని చెప్పారు. కృష్ణవేణిగారు స్త్రీశక్తినిగురించి కవితను చదివి ఒక మంచి పాటతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం కళాశాల విద్యార్థినులు కార్యక్రమానికి స్పందనగా తమ అభిప్రాయాలను వినిపించారు.

ముగింపు సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వి. సావిత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇంకా ఎంతోమంది మహిళలు ఎన్నో సమస్యలతో బాధలు పడుతున్నారని, వారందరి సమస్యలూతీరి మహిళలుకూడా పురుషులతో సమానంగా హోదాను, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పొందినపుడే నిజమైన మహిళా దినోత్సవం జరుపుకోగలమని, అంతవరకూ హక్కుల కొరకు పోరాడుతూనే ఉంటామని చెప్పారు. కార్యశాలలో పాల్గొన్న అతిథులకు ద్వితీయభాషా విభాగములు, జెన్నె వైష్ణవి భాషా సాహిత్యవేదిక సంయుక్తంగా సమ్మాన కార్యక్రమం నిర్వహించారు. వందన సమర్పణ, జాతీయగీతాలాపన తో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ భాషా విభాగాధిపతులు శ్రీమతి. బి. హేమ మాలిని, కుమారి. జె. కృష్ణవేణి, డా॥ కె.కాశీవిశ్వేశ్వర శర్మ, కళాశాల విద్యార్థినులు, ఇతర ఉపన్యాసకులు పాల్గొన్నారు.

ద్వితీయ భాషా విభాగము

కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం